## తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు.

# అగ్రనేత

TELTEL/2015/66279

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :182 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: బుధవారం 24-09-2025 | పేజీలు:4 వెల: 2.00

## రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటమాడటం దుర్మార్గం



హైదరాబాద్ : నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్‌డీలర్లకు.. కాంగ్రెస్, బిజేపీ ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని పేర్కొన్నారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటుంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణం. అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు రూ. 5 వేల గౌరవ వేతనంతో పాటు కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారు. అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. ఎన్నికల ముందు అబద్దపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో (08.08.2023) సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించాం. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను రూ. 900 నుంచి రూ. 1400లకు పెంచినం. ప్రభుత్వంపై రూ. 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు రూ. 200లుగా ఉన్న కమిషన్‌ను రూ. 1400లకు పెంచామని పేర్కొన్నారు. 17 వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపినం. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్షిప్ మంజూరు చేసినం. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచినం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నది. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు రూ. 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణకు భారీ నుంచి అతి భారీ వర్ష సూచన..

హైదరాబాద్ : ఈ వారం రోజుల పాటు తెలంగాణవ్యాప్తంగా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటనలో తెలిపింది. 26, 27 తేదీల్లో క్లౌడ్ బరస్ట్‌లతోపలు చోట్ల అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఈ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ, తూర్పు తెలంగాణ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మంగళవారం కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మ ల్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది. మిగతా జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వానలు పడతాయని వివరించింది. సోమవారం హైదరాబాద్, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, సిద్దిపేట, జనగామ, వరంగల్, కరీంనగర్, నిర్మల్, నిజామాబాద్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసినట్టు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో సాయంత్రం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కొద్దిసేపటికే కురిసిన ఈ భారీ వర్షానికి రోడన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. రోడ్లపై మోకాళ్లల్లోతు వర్షపు నీళ్లు చేరడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి,



కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కాగా, గడిచిన 24గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురవగా, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు – ఎంలో 14.26 సెం.మీ, ఆత్మకూరులో 9.71 సెం.మీ, మెదక్ జిల్లా అల్లాదుర్గ్‌లో 11.13 సెం.మీ, మహబూబాద్ జిల్లా పెద్దవంగరలో 9.59 సెం.మీ, జనగామ జిల్లా దేవరుప్పలలో 9.34 సెం.మీ, వికారాబాద్ జిల్లా కులకచర్లలో 8.94 సెం.మీ వర్షపాతం నమోదైనట్టు వెల్లడించింది. హైదరాబాద్ నగరంలో బంజారాహిల్స్‌లో అత్యధికంగా 10.3 సెం.మీ, శ్రీనగర్ కాలనీలో 9.7, ఖైరతాబాద్‌లో 8.33, వనస్థలిపురంలో 6.03 సెం.మీ. వర్షపాతం నమోదైంది.

## 'భారత్ మాకు ఎంతో ముఖ్యం.. సంబంధాలు కీలకమే'

న్యూఢిల్లీ,సుంకాలు, హెచ్1బీ వీసా ఆందోళనలుకొనసాగుతున్న వేళ.. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో సంబంధాలు తమ దేశానికి ఎంతో కీలకమని వ్యాఖ్యానించారాయన. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో భేటీపై స్పందిస్తూ రుబియో తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ 80వ సమావేశం సందర్భంగా.. జైశంకర్, మార్కో రుబియోభేటీ అయ్యారు. భారత్–అమెరికా ద్వైపాక్షిక సంబంధాలపై ఇరువురు చర్చించారు. ఈ పరిణామంపై రుబియో స్పందిస్తూ.. భారత్ అమెరికాకు అత్యంత కీలక భాగస్వామి. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, ఔషధాలు, కీలకమైన ఖనిజాలు.. తదితర రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి. ఇరు దేశాల అభివృద్ధికి ఈ సహకారం అవసరం. .. భారత్‌తో వ్యూహాత్మక సంబంధాలు బలోపేతం చేయడం ద్వారా రెండు దేశాలకు అభివృద్ధి సాధ్యమవుతుంది. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛా, ఓపెన్ విధానాన్ని ప్రోత్సహించేందుకు భారత్‌తో కలిసి పనిచేస్తాం అని పేర్కొన్నారాయన. మరోవైపు.. రుబియోతో భేటీపై జైశంకర్ స్పందిస్తూ.. మార్కో రూబియోతో సమావేశం సానుకూలంగా సాగింది. అయితే ప్రాధాన్య అంశాలపై మరిన్ని చర్చలు అవసరం అని పేర్కొన్నారు. ట్రంప్ ప్రభుత్వం భారతపై విధించిన సుంకాలు, H-1B



వీసా ఫీజు పెంపు వంటి పరిణామాల తర్వాత జరిగిన తొలి సమావేశం ఇదే. ఇప్పటికే అమెరికా ప్రతినిధుల బృందం భారత్‌కు వచ్చి సంప్రదింపులు జరిపి వెళ్లిపోయింది. ప్రస్తుతం కేంద్ర వాణిజ్య శాఖా మంత్రి పీయూష్ గోయల్ నేతృత్వంలో బృందం వాషింగ్టన్‌లో వాణిజ్య చర్చలు జరుపుతోంది. నవంబర్ కల్లా వాణిజ్య ఒప్పందాన్ని పూర్తి చేసుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. ఈ సమయంలోనే రుబియో–జైశంకర్ భేటీ జరగడం, ఇరు దేశాల మధ్య సంబంధాలు తిరిగి బలపడేలా వ్యాఖ్యానించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పండగ సమీపిస్తున్న వేళ.. జోరుగా నాన్ డ్యూటీ లిక్కర్, అధికారులు ఉక్కుపాదం




హైదరాబాద్, వరుసగా పండుగలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో నాన్ డ్యూటీ లిక్కర్ జోరందుకుంది. దీనిపై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్సైజ్ అధికారులు ఎక్కడికక్కడ దాడులు చేస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలో ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు. తాజాగా శంషాబాద్‌లో 125 ప్రీమియం మద్యం బాటిళ్లను సీజ్ చేశారు ఎక్సైజ్ అధికారులు. అలాగే ముషీరాబాద్‌లో జానీ వాకర్ బాటిల్స్ స్వాధీనం చేశారు. గోవా ప్రాంతాల నుంచి మద్యాన్ని సీక్రెట్ తెచ్చి నగరంలో విక్రయాలు జరుపుతున్నారు. ఈ క్రమంలో 15 మందికి నోటీసులు ఇచ్చారు. పట్టుకున్న మద్యం విలువ అక్షరాలా రూ. 7.50 లక్షలుగా ఉంటుందని అధికారుల అంచనా. శంషాబాద్ ప్రధాన రహదారిలో రంగారెడ్డి ఎన్‌ఫోర్సుమెంట్ టీమ్‌తో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహించారు. కేవలం గోవా నుంచి కాకుండా ఢిల్లీ, హర్యానా నుంచి మద్యం నగరానికి చేరుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. హెచ్‌డీఎఫ్‌డీ టీమ్ ముషీరాబాద్‌లోని నరేష్ అనే వ్యక్తి ఇంట్లో ఆరు జానీ వాకర్ మద్యం బాటిళ్లను గుర్తించారు. దీంతో నగరంలోని ప్రధాన ప్రాంతాలపై ఎక్సైజ్ అధికారులు నిఘాను పెంచారు. అలాగే మరోవైపు జోరుగా వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఇదేకాకుండా మారుమూల ప్రాంతాల్లో నాటు సారా జోరందు కున్నట్లు కనిపిస్తోంది. దీని తయారీకి వినియోగించే నల్లబెల్లాన్ని భారీ ఎత్తున సీజ్ చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి నాగర్ కర్నూల్‌కు తరలిస్తున్న బెల్లం వాహనాన్ని ఎస్టిఎఫ్ టీమ్స్ పట్టుకున్నాయి. సీజ్ చేసిన వాహనంలో 2010 కేజీల నల్ల బెల్లం, 50 కేజీల ఆలం అందులో ఉంది. డీసీఎం వాహనంతో పాటు రెండు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అశోక్ లేలాండ్ వాహనంతో పాటు ముగ్గుర్ని అరెస్ట్ చేశారు. పట్టుబడిన బెల్లం విలువ లక్ష రూపాయలుగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. నాన్ డ్యూటీ లిక్కర్, నాటు సారా వల్ల తెలంగాణ ఎక్సైజ్ శాఖకు భారీగా నష్టం వాటిల్లుతుందని అందున్నారు. చేస్తున్న దాడులు దసరా ముగిసేవరకు కొనసాగుతాయని చెబుతున్నారు.

## టెక్సాస్‌లోని హనుమాన్ విగ్రహంపై రిపబ్లికన్ నేత వివాదాస్పద వ్యాఖ్యలు



వాషింగ్టన్: అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో సుమారు 90 అడుగుల ఎత్తైన హనుమాన్ విగ్రహాన్ని ఇటీవల ప్రతిష్టించిన విషయం తెలిసిందే. అయితే ఆ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆ రాష్ట్రానికి చెందిన రిపబ్లికన్ నేత అలెగ్జాండర్ డంకన్ తప్పుపట్టారు. అమెరికా అంటే క్రైస్తవులకు చెందిన దేశమని ఆయన అన్నారు. టెక్సాస్‌లోని సుఘర్ ల్యాండ్ పట్టణంలో ఉన్న శ్రీ అష్టలక్ష్మీ ఆలయ పరిసరాల్లో స్టాచ్యూ ఆఫ్ యూనియన్ పేరుతో భారీ హనుమంతుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చిన్నయజీయర్ స్వామి ఆధ్వర్యంలో ఆ విగ్రహాన్ని స్థాపించారు. హిందువులు ఆరాధించే ఆంజనేయుడి విగ్రహ ఏర్పాట్ల పట్ల రిపబ్లికన్ నేత అలెగ్జాండర్ అసహనం వ్యక్తం చేశారు. హిందువులు పూజించే దేవుడు నకిలీ అని, ఆ దేవుడి విగ్రహాన్ని ఎందుకు టెక్సాస్‌లో ఏర్పాటు చేశారని ఆయన ప్రశ్నించారు. ఇది క్రైస్తవులు ఉండే దేశమని తన ఎక్స్ అకౌంట్‌లో ఆయన పోస్టు చేశారు. సుఘర్ ల్యాండ్‌లో ఉన్న విగ్రహానికి చెందిన వీడియోను కూడా షేర్ చేశారాయన. మరో సోషల్ మీడియా పోస్టులో ఆయన బైబిల్ సూక్తిని వ్యాఖ్యానించారు. నేను, తప్ప మరో భగవంతుడి మీకు లేరని, మీరెవరు కూడా మరొకరి విగ్రహాన్ని ఏర్పాటు చేయరాదు అని, ఎటువంటి చిత్రాన్ని పెట్టవద్దని బైబిల్‌లో చెప్పిన సూక్తిని ఆయన వల్లించారు. రిపబ్లికన్ నేత డంకన్ చేసిన వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో విమర్శలు వచ్చాయి. హిందూ అమెరికన్ ఫౌండేషన్ ఆ స్టేట్మెంట్‌ను ఖండించింది. హిందువులకు వ్యతిరేకంగా,రెచ్చగొట్టే రీతిలో ఉన్నట్లు హెచ్ఏఎఫ్ ఆరోపించింది. టెక్సాస్‌లో ఉన్న రిపబ్లికన్ పార్టీకి ఈ ఘటన పట్ల ఫిర్యాదు కూడా చేశామన్నారు. ఏ మతాన్నైనా అవలంబించే స్వేచ్ఛను అమెరికా రాజ్యాంగ కల్పించిందన్నారు. డంకన్ చేసిన వ్యాఖ్యలను ఓ ఎక్స్ యూజర్ తప్పుపట్టారు. మీరు హిందువు కానంత మాత్రాన, దేవుడు తప్పుడు కాలేదన్నాడు. భూమిపై ఏసుక్రీస్తు పుట్టడానికి రెండు వేల ఏళ్ల క్రితమే వేదాలను రచించారని, అవి అసాధారణ గ్రంధాలని అన్నారు. ఆ గ్రంధాల ప్రభావం క్రైస్తవంపై ఉన్నదని, అందుకే ఆ మతానికి ప్రాధాన్యత, గౌరవాన్ని ఇచ్చి.. దాన్ని అధ్యయన చేయడం ఉత్తమం అని జోర్డన్ అన్నారు

## ఆయుధాలు అప్పగించాలి.. మావోయిస్టు కేంద్ర కమిటీ హెచ్చరిక

హైదరాబాద్: సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని లేఖ రాసిన మావోయిస్టు సీనియర్ నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతిపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటుందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేక విడుదల చేసిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు.

సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తం..

మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరం తరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటున్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోం శాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యంలో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని



విధంగా మావోయిస్టు నేత (అజ్ఞాత నేత) ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ మంగళవారం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, అన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటున్నట్టు ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరులతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు 28 మంది కేంద్ర కమిటీ సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల ప్రక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు వెల్లడించారు.

## ప్రభుత్వ ఆస్పత్రుల్లో పేషెంట్ కేర్ నిర్వహణలో మార్పులు

హైదరాబాద్: ప్రభుత్వ హాస్పిటళ్ల నిర్వాహణలో శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్ వర్కర్ల పాత్ర అత్యంత కీలకమైన దని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. ఈ మూడు వ్యవస్థలతో పాటు, పేషెంట్లకు అందించే డైట్ విధానంలో తీసుకు రావాల్సిన మార్పులు, ఆయా వ్యవస్థలను బలో పేతం చేయడానికి కొత్త పాలసీల రూపకల్పనపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి జూబ్లీహిల్స్ లోని ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. శానిటేషన్, సెక్యూరిటీ, పేషెంట్ కేర్, డైట్ పాలసీల్లో ఉన్న లోపాలను, ఆ లోపాల వల్ల ఎదురవుతున్న సమస్యలను డిఎంఇ డాక్టర్ నరేంద్ర కుమార్, టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్కుమార్ మంత్రికి వివరించారు. సెక్యూరిటీ టెండర్ నిబంధనల్లో సరియైన నియమాలులేకపోవడంతో సెక్యూరిటీ గార్డులుగా వృద్ధులను, ఫిజికల్ ఫిట్నెస్ లేని వారిని కాంట్రాక్టర్లు నియ మిస్తున్నారని.. ఈ అంశంలో మార్పు తీసుకురావాలని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.

ఉద్యోగ విరమణ పొందిన వారిని నియమించాలని

సెక్యూరిటీ సిబ్బందిలో కొంత శాతం మేర ఆర్మ్డ్ ఫోర్సెస్లో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన వారిని నియమించాలని, ఇందుకు అనుగుణంగా నిబంధనలు



మార్చాలని అధికారులకు మంత్రి సూచించారు. ఫిజికల్ ఫిట్నెస్ ఉండి, 50 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్నవారినే నియమించుకునేలా టెండర్ కండీషన్ ఉండాలన్నారు. సెక్యూరిటీ సూపర్వైజర్ పోస్ట్ ఉండాలని, ఈ పోస్టులో తప్పనిసరిగా రిటైర్డ్ ఆర్మీ పర్సన్ ఉండాలని మంత్రి ఆదేశించారు. అన్ని హాస్పిటల్స్ సీసీ టీవీ మానిటరింగ్ రూమ్ ఉండాలని, మానిటర్ చేసే పని కూడా సెక్యూరిటీ కాంట్రాక్ట్ ఉండాలన్నారు.

## సంపాదకీయం

**బుధవారం 24-09-2025**

# తెలంగాణ పూల జాతర !


తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరవిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ల చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే? ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి చేరుకొని అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు. ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లదంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి అకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ? బతుకమ్మ?..అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుండి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడితో పార్వతి గురించి పాటలుగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మీ దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను?. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మీ స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానం ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరివాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న, అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, ఆరో రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్మని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిసి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని చెబుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతుంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత పసుపు ముద్దతో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి దీప చప్పళ్లతో సమీపంలో ఉండే దేవాలయ ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ సమయంలో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు,

# రహదారుల నిర్మాణానికి త్వరగా భూసేకరణ



హైదరాబాద్,తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. భూ సేకరణ విషయంలోమానవీయ కోణంలో వ్యవరించాలని... అదే సమయంలోరహదారుల నిర్మాణంతో కలిగేలాభాలనురైతులకు వివరించి ప్రక్రియను వేగవంతంచేయాలని కలెక్టర్లను సీఎం ఆదేశించారు. ఆర్బిట్రేషన్ కేసులనుత్వరగాపరిష్కరించాలని సూచించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం.. అనుమతుల జారీ, నూతనప్రతిపాదనలకు ఆమోదం తదితర అంశాలపైప్రత్యేక దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారత జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ), జాతీయ రహదారుల విభాగం (ఎన్‌హెచ్), జాతీయ రహదారులు, రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ (మోర్త్), రహదారులు, భవనాల శాఖ, అటవీ శాఖ అధికారులతోసచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. జాతీయ రహదారులకునెంబర్ల కేటాయింపు... సూత్రప్రాయ అంగీకారం తెలుపుతున్నా... తర్వాత ప్రక్రియలో ఆలస్యంపై ముఖ్యమంత్రి ఆరా తీశారు.. చిన్న చిన్నకారణాలతో పలురహదారుల పనుల్లో జాప్యం వాటిల్లుతుండడం సరికాదని.. వెంటనే ఆయా సమస్యలనుపరిష్కరించాలని సంబంధిత శాఖాధికారులకు సీఎం సూచించారు. భూ సేకరణను వేగవంతం చేసి పరిహారం తక్షణమే అందేలా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పనులువేగవంతంచేయాలని సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్ఆర్) నార్త్ నిర్మాణానికి సంబంధించి కేంద్రం లేవనెత్తిన పలు అంశాలపై సెం ఆరా తీసారు. సందేహాలన్నింటిని ఒకేసారి పంపాలనిఅధికారులకు సూచించారు.. ఆ అంశంపై తాము చర్చించుకున్నామని... ఎటువంటి సందేహాలు లేవని, ఏవైనా ఉంటే వెంటనేపంపుతామని ఎన్‌హెచ్ఏఐ అధికారులు సీఎంకు తెలియజేశారు. ఆర్‌ఆర్ఆర్ నార్త్.. సౌత్‌ను రెండు వేర్వురు ప్రాజెక్టులుగా చూడవద్దని... సౌత్‌కు కూడా నార్త్‌కు ఇచ్చిన నెంబర్‌ను కొనసాగించాలని...వెంటనే అనుమతులు మంజూరు చేసి ఏకకాలంలో రెండింటి పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. అందుకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు సుముఖతవ్యక్తం చేశారు. ఆర్‌ఆర్ఆర్ సౌత్ అలైన్‌మెంట్‌కు వెంటనే ఆమోదముద్రవేయాని సీఎం కోరారు...భారత్ ఫ్యూచర్సిటీ-అమరావతి-మచిలీపట్నం 12వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవేకు వెంటనే అనుమతులు ఇవ్వాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఫ్యూచర్ సిటీ-లో తాము డ్రైపోర్ట్... లాజిస్టిక్ పార్క్.. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు- చేస్తామని సీఎం తెలిపారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో రెండు రాష్ట్రాల రాజధానులమధ్య అనుసంధానం ఏర్పడడంతో సరకురవాణా, ప్రయాణికులకు ఎంతగానో సౌకర్యవంతంగా ఉంటుందని సీఎం అన్నారు. హైదరాబాద్-విజయవాడల మధ్య 70కిలోమీటర్లు దగ్గరవడంతో పాటు- సరకురవాణాతో భారత దేశంలో మరే జాతీయ రహదారిపై లేనంతరద్దీ.. ఆదాయం ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేతో ఉంటుందని సీఎం తెలిపారు. రాష్ట్ర పునర్విభజనచట్టంలోనూ రెండు రాష్ట్రాల మధ్య గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మించాలనిపేర్కొన్నారని సీఎం గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోతక్షణమేరంగంలోకి దిగి పీఎంగతిశక్తి లేదా మరేపథకంలోనైనా ఈ రహదారికి అవసరమైన అనుమతులు ఇవ్వడంతో పాటు- అలైన్‌మెంట్ ఖరారు చేయాలని సూచించారు. ఈ రహదారికి సమాంతరంగా తాము రైలు మార్గం అడుగుతున్నామని... బెంగళూర్-శంషాబాద్ ఎయిర్‌పోర్ట్-అమరావతి మధ్య రైలు మార్గం అవసరమని.. వందేభారత్ సహా ఇతర రైళ్ల రాకపోకలకు ఇది అనువుగా ఉ ంటు-ందని.. లాభసాటిమార్గమని సీఎం అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం మార్గంలో రావిర్యాల- మన్ననూర్‌కు సంబంధించి ఎలివేటెడ్ కారిడార్‌కు వెంటనే అనుమతులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శ్రీశైలందేవస్థానం, శ్రీశైలంరిజర్వాయర్, -టైగర్ ఫారెస్ నేపథ్యంలోహైదరాబాద్ నుంచి నిత్యం పెద్ద సంఖ్యలో భక్తులు రాకపోకలు సాగిస్తారని సీఎం తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్‌కు అవసరమైన అనుమతులు మంజూరు చేసి తక్షణమే పనులు ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్ఏఐ అధికారులకు సీఎం సూచించారు. హైదరాబాద్-మన్నెగూడ రహదారిలోమర్రి చెట్ల తొలగింపునకు సంబంధించి ఎన్జీటీలో ఉన్న కేసు పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి సీఎం సూచించారు. హైదరాబాద్-మంచిర్యాల-నాగ్‌పూర్ నూతనరహదారికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సమర్పించిన ప్రతిపాదనలనే అంగీకరించాలని సీఎం కోరారు. తాము ప్రతిపాదించిన మార్గంతో నూతన పారిశ్రామిక పార్క్‌ల ఏర్పాటుతో పాటు పలు జాతీయ రహదారుల అనుసంధానం పూర్తవుతుందని సీఎం తెలిపారు. మంచిర్యాల-వరంగల్-ఖమ్మం-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్-163జి), ఆర్మూర్- జగిత్యాల-మంచిర్యాల (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్-563), మహబూబ్‌నగర్-మరికల్- దియోసుగూర్ (ఎన్‌హెచ్-167) రహదారులకు సంబంధించి భూ సేకరణ... పరిహారం పంపిణీలో జాప్యంపై ఆయా జిల్లాల కలెక్టర్లను వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. పలుచోట్ల కోర్టు కేసులు పెండింగ్‌లో ఉన్నాయనికలెక్టర్లుముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అన్ని జిల్లాల్లో ఉన్న కేసులన్నింటిపై నివేదిక రూపొందించి వారంలోపు అడ్వకేట్ జనరల్‌తో చర్చించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శిరామకృష్ణారావును సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పరిహారం పంపిణీలో ఆలస్యంపై సీఎం ప్రశ్నించగా కాలా నుంచి నిధుల విడుదలలో జాప్యం ఉందని కలెక్టర్లు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై ఎన్‌హెచ్ఏఐ అధికారులు స్పందిస్తూ జాబితాలు అప్‌లోడ్ అయిన వెంటనే నిధులు విడుదలచేస్తున్నామని, కలెక్టర్లు ఆ పనులుత్వరగాచేయాలన్నారు. ఈ విషయంలో ఏమాత్రం జాప్యాన్ని సహించమని సీఎం కలెక్టర్లనుహెచ్చరించారు. భూ సేకరణలోఆర్బిట్రేషన్ కేసులు పెండింగ్‌లో ఉంచడంసరికాదని.. వెంటనే వాటిని పూర్తి చేయడంతో పాటు- కాలాకుజాబితాలను అప్‌లోడ్ చేయాలనికలెక్టర్లను సీఎం ఆదేశించారు. భూసేకరణ, పరిహారం పంపిణీని అక్టోబరు నెలాఖరుకు కచ్చితంగా పూర్తి చేయాల్సిందేనని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. భూ సేకరణ, పరిహారంనిర్ణయం, పంపిణీ విషయంలోఅలసత్వం చూపే కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లపై వేటు- వేస్తామని సీఎం హెచ్చరించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అటవీ, పర్యావరణ శాఖ పెడుతున్న కొర్రీలపైనా సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. 2002 నుంచి 2022వరకు రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో అటవీ, పర్యావరణ నిబంధనలను ఉల్లంఘించారని... దాంతో ప్రస్తుతం అనుమతులు ఇవ్వడం లేదని ఫారెస్ట్ సౌత్ రీజియన్ ఐజీ త్రినాధ్ కుమార్ తెలిపారు. దానిపై ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి అసహనంవ్యక్తం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పని చేసిన అధికారులు ఇప్పుడు లేరన్నారు. ఉల్లంఘనలకు సంబంధించి వివరాలు సమర్పించాలనిసీఎస్‌ను సీఎం ఆదేశించారు. అవసరమైనచోట ప్రత్యామ్నాయ భూమిని అటవీ పెంపకానికి ఇస్తామని సీఎం తెలిపారు. ఈ విషయంలోఅవసరమైతే జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్యాదవ్‌లతో తాను స్వయంగా భేటీ- అవుతానని సీఎం తెలిపారు. వన్యప్రాణులు లేని అటవీ ప్రాంతాల్లోనూ వన్య ప్రాణుల చట్టంఅమలుచేస్తున్నారని సీఎం అన్నారు. నాన్ వైల్డ్ లైఫ్ ఏరియాల్లో వైల్డ్ లైఫ్ మిటిగేషన్ ఎ÷-లాన్‌కి ఎన్‌హెచ్ఏఐలో ఎటువంటి ప్రొవిజన్స్ లేకపోవడంతోఅనుమతులుఆలస్యమవుతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంలోఅవసరమైనవ్యయంభరించేందుకు సిద్ధంగా ఉ

# మహారాష్ట్ర,యూపిలను మించాలి



అమరావతి,ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి.. ఏపీ నెంబర్‌వన్ కావాలని ఆకాక్షించారు. వ్యవసాయరంగంపై సిఎం చంద్రబాబు అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారని సీఎం చెప్పుకొచ్చారు. ఏపీ అసెంబ్లీలో జీఎస్టీ సంస్కరణలపై మాట్లాడిన అనంతరం వ్యవసాయంపై సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా మాట్లాడారు. రాష్ట్రానికి 41 శాతం ఆదాయం సేవారంగం నుంచి వస్తుంది. ఆదాయం వచ్చే పంటలు వేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నాం. పశుసంపదపై 19 లక్షల కుటుంబాలు ఆధారపడ్డాయి. పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి మరింత పెరగాలి. స్వయం సహాయక సంఘాల మహిళల ఆదాయం పెంచుతున్నాం. 157 గోకులాలు వస్తున్నాయి, పశువులకు హాస్టళ్లు తెస్తున్నాం. గోకులాలకు గడ్డి కూడా సరఫరా చేస్తాం. రాష్ట్రంలో 18 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు సాగు చేస్తున్నారు. రాయలసీమలో హార్టీకల్చర్, మైక్రో ఇరిగేషన్ రావాలనేది నా ఆకాంక్ష. హార్టీకల్చర్‌లో 21 శాతం వృద్ధి రేటు- సాధించాం. హార్టీకల్చర్ అభివృద్ధి పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. అరటి, మిరప, మామిడి, పూలు, టమాటో, బత్తాయి, ఆయిల్‌పామ్, మిరియాలు, నిమ్మ సాగును ప్రోత్సహిస్తున్నాం. వచ్చే ఐదేళ్లలో హార్టీకల్చర్‌ను 25 లక్షల హెక్టార్లకు పెంచేలా చర్యలు తీసుకున్నాం. మరో పదేళ్లలో మహారాష్ట్ర, యూపీని అధిగమించి మనం నెంబర్‌వన్ కావాలి' అని సీఎం అన్నారు. అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఏపీలో ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉంచామని తెలిపారు మంత్రి అచ్చెన్నాయుడు. ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నామని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటు-న్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు. మళ్లీ ఇప్పుడు సిగ్గులేకుండా రైతుల గురించి జగన్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు మంత్రి అచ్చెన్నాయుడు. డ్రిప్, స్పిం÷-రక్లర్ల వినియోగంలో కేంద్ర ప్రభుత్వం ఏపీకి అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్పిం÷-రక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. అన్నదాతలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడులు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు- జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖను పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకుంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి

విజయవాడ, వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్య్రం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం. బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్య్రం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది. భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకం గా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయి తీ. నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుం దని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటు-ంబంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూ ల శక్తి వస్తుంది. మందార పువ్వు ప్రేమ, ఆప్యాయతకు చిహ్నం, కాబట్టి దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, ఒక వ్యక్తి నిజ మైన ప్రేమ, ఆనందాన్ని పొందుతాడు. అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో భక్తులు భారీగా చేరుకున్నారు... పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

నిర్మల్, ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉ త్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉ దయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది. బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించనున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.

# ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రికి భారీగా ఏర్పాటు

విజయవాడ,విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. సెప్టెంబరు 22 నుంచి అక్టోబరు 2 వరకూ జరిగే ఈ వేడుకలకు తెలుగు రాష్ట్రాలతోపాటు- దేశ విదేశాల నుంచి కనీసం 18 లక్షల మంది భక్తులు రావొచ్చని అధికారుల అంచనా. 11 రోజుల్లో.. 11 రూపాల్లో అమ్మవారు దర్శనమిస్తారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా అధికారులు పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ఈ ఏడాది వేడుకల నిర్వహణలో సాంకేతికతను పెద్దఎత్తున వినియోగిస్తున్నట్లు ఆలయ ఈవో వి.కె.శీనానాయక్ తెలిపారు.

'దసరా-2025' యాప్‌ను అందుబాటులోకి తెచ్చామని, భక్తులు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూలా నక్షత్రం సందర్భంగా సెప్టెంబరు 29న సోమవారం సరస్వతీ దేవి రూపంలో దర్శనమిచ్చే దుర్గమ్మను ముఖ్యమంత్రి చంద్రబాబు మధ్యాహ్నం 3.30 నుంచి 4.30 గంటల మధ్యలో దర్శించుకుంటారు. అదేరోజు రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పిస్తారు. అమ్మవారు సోమవారం బాలా త్రిపురసుందరీ దేవి రూపంలో దర్శనమిచ్చారు. మొదటి రోజు భక్తులను ఉదయం 9 నుంచి రాత్రి 11 గంటల వరకు దర్శనాలకు అనుమతించారు. రెండో రోజు నుంచి తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకోవచ్చు. భక్తుల కొంగుబంగారమైన విజయవాడ కనకదుర్గమ్మకు 12 రకాల మంగళసూత్రాలున్నాయి. వీటిని దసరా సహా ఇతర ఉత్సవాల సమయంలో అలంకరిస్తుంటారు. అమ్మవారి మూల విరాట్‌తోపాటు- కల్యాణమూర్తులకు వీటిని అలంకరించి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఉత్సవాల సమయంలో మాత్రమే వీటిని బయటకు తీసి.. మిగతా సమయాల్లో బ్యాంకు లాకరులో భద్రపరుస్తారు. తాజాగా దసరా వేళ దుర్గమ్మ 11 రోజుల్లో 11 రూపాల్లో భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో అలంకారాన్ని బట్టి.. ఆభరణాలతో పాటు- ఈ మంగళసూత్రాలను ధరింపజేస్తారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్

సిద్దిపేట,నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీ రైతుల జీవితాలకు గేమ్ ఛేంజర్‌లాంటిదని తెలిపారు. 2018లో తేమ తక్కుందని ఆయిల్ పామ్ సాగుకు ఐఐఓపీఆర్ అనుమతి ఇవ్వలేదని, కాళేశ్వరం నీటితో ఎండల్లోనూ చెరువులు, చెక్ డ్యాములు మత్తళ్లు దుంకినయ్ అని.. భూముల్లో తేమశాతం పెరగడంతో ఆయిల్ పామ్‌కు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయకుండానే ఇదంతా సాధ్యమైందా? అని హరీశ్ ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెటలో హరీశ్‌రావు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ శివారులోని పామాయిల్ ఫ్యాక్టరీలో ఉత్పత్తిని ఎమ్మెల్యేలు కొత్త ప్రభాకర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు వంటేరు ప్రతాపరెడ్డి, యాదవరెడ్డి, దేశపతి శ్రీనివాస్‌తో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్మెట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ మనకు ఎమోషన్ అని.. ఈ ఫ్యాక్టరీ వేలాది మంది రైతుల జీవితాల్లో గుణాత్మక మార్పును తీసుకువస్తుందన్నారు. మనం చాలా ఫాక్టరీలు చూస్తుంటామని.. కానీ, ఇది భిన్నమైందన్నారు. ఈ ప్రాంత రైతుల నవశకానికి ఈ ఫ్యాక్టరీ నాంది అని తెలిపారు. గాలిలో తేమ ఎక్కువ ఉన్న చోటనే పామాయిల్ పండుతుందని.. కేసీఆర్ కృషితో రాష్ట్రమంతా పామాయిల్‌కు అనుకూలంగా మారిందన్నారు. ఒక్కసారి పంట వేస్తే 30 సంవత్సరాల వరకు రైతుకు ఆదాయం వస్తుందన్న ఆయన.. ఉద్యోగులకు నెల రోజుకు జీతం వస్తే.. పామాయిల్ రైతులకు 20 రోజులకే డబ్బులు చేతికి అందుతాయన్నారు. ఇక్కడికి నీళ్లొచ్చినా.. ఆయిల్‌పామ్ సాగవుతున్నా అంతా కాళేశ్వరం పుణ్యమేనన్నారు. 2022 జూన్ 5న రామచంద్రాపూర్‌లోని మడుపు ఎల్లారెడ్డి పొలంలో మొదటి మొక్కతో నాంది పలికామని.. అందరినీ బ్రతిమాలి నాదే బాధ్యత అని భరోసా ఇస్తే పామాయిల్ సాగు చేశారని హరీశ్‌రావుకు గుర్తు చేశారు. చుట్టు-పక్కల ఐదు జిల్లాల రైతులకు ఈ ఫ్యాక్టరీతో ప్రయోజనం ఉంటు-ందన్నారు. మొక్కలు నాటి ఆయిల్‌పామ్ సాగు చేసి ఫ్యాక్టరీ పెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. అత్యాధునిక -టె-క్నాలజీతో ఈ ఫ్యాక్టరీని నిర్మించామన్నారు. ఆ ఫ్యాక్టరీ ప్రారంభించేందుకు కాంగ్రెసోళ్లు జేబులో కత్తెర పెట్టు-కొని తిరుగుతున్నారని సె-టైర్లు వేశారు. మన ప్రభుత్వం ఉంటే ఏడాది ముందే ఫ్యాక్టరీ ప్రారంభమయ్యేదన్నారు. వంద టన్నుల ఆయిల్ పామ్ గెలలకు 19 టన్నుల పామాయిల్ వస్తుందని హరీశ్‌రావు తెలిపారు. గోద్రెజ్, పతంజలి సహా అనేక కంపెనీల ప్రతినిధులు ఈ ఫ్యాక్టరీని చూసిపోతున్నారన్నారు. రాష్ట్రంలో పది లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ పెట్టాలన్నది కేసీఆర్ సంకల్పమని.. రైతును రాజును చేసే పంట ఆయిల్ పామ్ సాగు అని తెలిపారు. ఎకరానికి లక్షన్నర రూపాయలు వచ్చే బంగారం లాంటి పంట ఆయిల్ పామ్ అని.. ఇందులో ఇంతర పంటగా కోకో సాగు చేస్తే మరో లక్ష ఆదాయం వస్తుందన్నారు. ఈ పంటలతో ఎకరానికి ఏడాదికి రూ.2.50లక్షల ఆదాయం వస్తుందని వివరించారు.

## కొబ్బరి బోండాల లారీ బోల్తా

సూర్యాపేట,సూర్యాపేటమండలం రాయన్నగూడ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. సోమవారం తెల్లవారుజామున నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు కొబ్బరిబోండాల లోడుతో వెళ్తున్న లారీ జాతీయ రహదారిపై అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో రోడ్డుపై కొబ్బరిబోండాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. విషయం తెలుసుకున్న స్థానికులు, చుట్టు-పక్కల గ్రామాల ప్రజలు కొబ్బరి బోండాల కోసం ఎగబడ్డారు. బస్తాలు, సంచుల్లో అందినకాడికి ఎత్తుకెళ్లారు. అటు-గా రోడ్డుపై కార్లలో వెళు న్న వారు కూడా కొబ్బరికాయలు తీసుకెళ్లారు. దీంతో సుమారు రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందని లారీ డ్రైవర్ వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్రేన్ సహాయంతో లారీని తీసి రోడ్డు క్లియర్ చేశారు.

# జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

భువనగిరి,సెప్టెంబర్ 22(ఆర్ఎన్ఎ): జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోదీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు- సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్ రవీందర్, ఊట్కూరి అశోక్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్ద ఉద్రిక్తత

సూర్యాపేట,జిల్లాలోని పాలకీడు మండలం దక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్రిక్తత చోటు- చేసుకుంది. ఫ్యాక్టరీపై, అడ్డుకోబోయిన పోలీసులపై బిహార్ కూలీలు దాడి చేశారు. ఇటీవల కంపెనీలో ఓ బిహార్ కార్మికుడు ప్రమాదవశాత్తూ మరణించాడు. దీంతో అతడి కుబుంబాన్ని ఆదుకోవాలని.. పరిహారం చెల్లించాలని ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని తోటి కార్మికులు కోరారు. అయితే కార్మికుల విన్నపాన్ని యాజమాన్యం పట్టించుకోలేదు. ఈ విషయంపై పలుమార్లు ఫ్యాక్టరీ యాజమాన్యాన్ని కలిసి వినతి చేశారు కూలీలు. అయినప్పటికీ వారు పట్టించుకోకపోవడంతో బిహార్ కూలీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఫ్యాక్టరీ వద్దకు చేరుకుని ఫ్యాక్టరీపై దాడి చేశారు.. అంతేకాకుండా పరిశ్రమలోని అధికారులపైనా దాడికి పాల్పడ్డారు. ఫ్యాక్టరీ ఆఫీసు అద్దాలు ధ్వంసం చేశారు.

# ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచే పనిలో కర్ణాటక ప్రభుత్వం..

హైదరాబాద్, కర్ణాటకలోని అత్యంత కీలకమైన భారీ ప్రాజెక్ట్ ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచాలని ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రెండు తెలుగు రాష్ట్రాల రైతాంగంలో తీవ్ర ఆందోళన రేపుతున్నది. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచితే దిగువన ఉన్న తెలంగాణ తీవ్రంగా నష్టపోతుందని నీటిపారుదల నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదే వాదనను కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ వద్ద తెలంగాణ వినిపించనుంది. రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం ఢిల్లీలో జల్ శక్తి శాఖ మంత్రిని కలిసి ఈ విషయమై ఫిర్యాదు చేయనున్నారు. ఆలమట్టి ఎత్తు పెంచితే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా నది పరివాహక ప్రాంతాలు ఎడారిగా మారే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆలమట్టి ఎత్తు పెంపునకు కర్ణాటక సర్కార్ నిర్ణయం

ఆలమట్టి డ్యామ్ ఎత్తును ప్రస్తుతం ఉన్న 519.6 మీటర్ల నుంచి 524.256 మీటర్లకు పెంచాలని కర్ణాటక మంత్రివర్గం నిర్ణయించింది. ఎత్తు పెంపుతో అదనంగా 100 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం కర్ణాటకకు లభిస్తుంది. తద్వారా ఆ రాష్ట్రంలోని 5.94 లక్షల హెక్టార్ల భూమికి సాగునీటిని అందించే వెసులుబాటు కలుగుతుంది. ప్రస్తుతం ఈ డ్యామ్ నీటి నిల్వ సామర్థ్యం 123.08 టీఎంసీలు. సముద్రంలో వృథాగా వెళ్లే నీటిని వాడుకొనేందుకు ఈ డ్యామ్ ఎత్తు పెంచాలని ప్రతిపాదిస్తున్నామని కర్ణాటక చెబుతోంది. అందుకే దిగువ రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కూడా ఈ ప్రతిపాదనను వ్యతిరేకించే అవకాశం ఉండకపోవచ్చని అంటున్నది. ఎత్తు పెంపునకు 1,33,867 ఎకరాల భూమి అవసరం. ఇందులో 75,563 ఎకరాలు ముంపునకు గురి అవుతోంది. 51,837 ఎకరాలు కాలువల కోసం అవసరం. 6,469 ఎకరాల భూమి పునరావాసం కోసం కావాలి. 20 గ్రామాలతో పాటు బాగల్ కోట్ లోని 11 వార్డులను కూడా తరలించాల్సిన అవసరం ఏర్పడుతున్నది. వ్యవసాయ భూమికి ఎకరానికి రూ. 40 లక్షలు, సాధారణ భూమికి ఎకరానికి రూ. 30 లక్షలు పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం డిసైడ్ చేసింది. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంపును ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కూడా తీవ్రంగా వ్యతిరేకించింది. రాజకీయ, న్యాయ పోరాటం చేసింది. ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంపుపై సుప్రీంకోర్టులో కూడా కేసును దాఖలైంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఏం జరిగింది?

ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంపు అంశం 1996లో బయటకు వచ్చింది. అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఉన్నారు. ఈ డ్యామ్ ఎత్తు పెంచితే ప్రస్తుతం నిల్వ చేస్తున్న 123 టీఎంసీలతో పాటు అదనంగా మరో 100 టీఎంసీల నీటిని కర్ణాటక నిల్వ చేసుకునేవీలుంది. ఇప్పటికే ఆలమట్టి, తదుపరి నారాయణపుర డ్యామ్‌లు నిండితేనే దిగువకు అంటే తెలంగాణకు నీళ్లు విడుదల చేస్తున్నారు. ఇప్పుడు ఎత్తు పెంచితే మరో వంద టీఎంసీలు దాటే వరకూ దిగువకు నీటి విడుదల ఆగిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంలో ప్రతి ఐదేళ్లలో నాలుగు ఏళ్లకు ఒకసారి సరైన వరదలు వచ్చే పరిస్థితులు లేవు. ఈ డామ్ ఎత్తు పెంచితే కర్ణాటక రాష్ట్రం కృష్ణా నదీ జలాల్లో తనకు కేటాయించిన వాటా కంటే ఎక్కువగా వాడుకొనే అవకాశం ఉంటుంది. 2000 సంవత్సరం నాటికి అప్పర్ కృష్ణ ప్రాజెక్టును పూర్తి చేయడానికి వనరుల సమీకరించడానికి అప్పటి కర్ణాటక ప్రభుత్వం కృష్ణ భాగ్య జల నిగమ్ లిమిటెడ్ ఏర్పాటు చేసింది. దీంతో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. 1996లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దృష్టికి ఏపీ సీఎం చంద్రబాబు ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఆలమట్టి ఎత్తు పెంపును నిలిపివేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ తీర్మానం చేసింది. రూ. 36 బిలియన్ల అంచనా వ్యయంతో ఆలమట్టి ఆనకట్ట వద్ద 1,170 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తికి 1996 జనవరిలో కేంద్ర జలవిద్యుత్ సంస్థ ఇచ్చిన సూత్రప్రాయ అనుమతిని ఏపీ వ్యతిరేకించింది.



యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వంలో దేవెగౌడ ప్రధానిగా ఉన్న సమయంలో 1996 ఆగస్టులో కృష్ణా పరివాహక రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో యునైటెడ్ స్టీరింగ్ కమిటీ పశ్చిమ బెంగాల్, బీహార్, అసోం, తమిళనాడు ముఖ్యమంత్రులతో ప్యానెల్ ను ఏర్పాటు చేసింది. ఇది అస్సాం, బీహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ అధికారులతో ఆరుగురు సభ్యుల నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి డీపీ ఘోషల్ కన్వీనర్‌గా ఉ న్నారు. ఈ కమిటీ 1997 జనవరిలో తన నివేదికను సమర్పించింది. ఆలమట్టి ఎత్తు పెంచాల్సిన అవసరం లేదని ఈ కమిటీ సూచించింది. ం519.6 మీటర్ల ఎఫ్ఆర్ఎల్‌తో ఆలమట్టి ఆనకట్ట దాదాపు 123 టీఎంసీల నిల్వను అందిస్తుంది. ఇది నారాయణపుర వద్ద 37.8 టీఎంసిల నిల్వతో పాటు, ఎగువ కృష్ణ ప్రాజెక్ట్ కింద ప్రస్తుతం ఊహించిన 173 టీఎంసీల వార్షిక అవసరాన్ని తీర్చడానికి సరిపోతుంది" అని నిపుణుల కమిటీ తెలిపింది. ఆలమట్టి ఎత్తు పెంపును నిరసిస్తూ అప్పట్లో సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై విచారణ నిర్వహించిన ఉన్నత న్యాయస్థానం డ్యామ్ ఎత్తును 519.6 మీటర్లకే పరిమితం చేసింది. ఈ డ్యామ్ ఎత్తు పెంపుపై సుప్రీంకోర్టు స్టే విధించింది.

మరోసారి తెరపైకి ఆలమట్టి ఎత్తు పెంపు అంశం

ఆలమట్టి డ్యామ్ ఎత్తు పెంచాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో తెలంగాణ ఆందోళన చెందుతోంది. డ్యామ్ ఎత్తు పెంపును మహారాష్ట్ర కూడా వ్యతిరేకిస్తోంది. ఈ డ్యామ్ ఎత్తు పెంచితే తెలంగాణకు నీళ్లు వచ్చే పరిస్థితి తగ్గిపోతోంది. ఇప్పటికే కృష్ణా నదిపై తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులు పూర్తి కాలేదు. ఆలమట్టి ఎత్తు పెంచితే కృష్ణా పరివాహక ప్రాంతాలు ఎడారిగా మారిపోయే అవకాశం ఉందని తెలంగాణ నీటిపారుదల నిపుణులు స్పష్టంచేస్తున్నారు. కృష్ణా నదిపై పాలమూరు రంగారెడ్డి, ఎస్ఎల్బీసీతో పాటు ఇతర ప్రాజెక్టులు అసంపూర్తిగా ఉన్నాయి. కృష్ణా జలాల పున:పంపిణీ జరగాలని తెలంగాణ కోరుతోంది. ఉమ్మడి ఏపీ రాష్ట్రం వాటాను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తాత్కాలికంగా పంచుకున్నాయి. కృష్ణా జలాల పంపిణీని ట్రిబ్యునల్ ఇంకా పూర్తి చేయాల్సి ఉంది. ఈలోపుగా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఆ ప్రాజెక్టులకు నీటిలో వాటా దక్కనుంది. మరో వైపు ఖరీఫ్ సీజన్‌లో నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి ఆగస్టు మొదటి వారంలో నీటిని విడుదల చేస్తున్నారు. 1996కు పూర్వం జూన్, జూలై మాసాల్లోనే నీటిని విడుదల చేసే పరిస్థితి ఉ ండేది. ఎగువ రాష్ట్రాలు ప్రాజెక్టులు కట్టడంతోపాటు కృష్ణా నదిలో వరదలు తగ్గిపోవడం కూడా ఇందుకు కారణం. ఇప్పుడు ఆలమట్టి ఎత్తు పెంచితే పరిస్థితి తెలంగాణకు కృష్ణా వరద జలాలు రావడం మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఆలమట్టిపై తెలంగాణ రాష్ట్రం తన వాదనలను కేంద్రం వద్ద ఉంచనుంది. ఆలమట్టిపై గతంలో ఏం జరిగింది, సుప్రీంకోర్టు ఏం చెప్పింది%ో%కర్ణాటక ప్రభుత్వం ఏం చేస్తోందనే విషయాలను కేంద్ర జల్ శక్తి మంత్రిత్వశాఖ ముందు ప్రస్తావించనున్నారు. మరో వైపు ఆలమట్టి ఎత్తు పెంపు అంశాన్ని తెలంగాణలో విపక్షాలు ప్రభుత్వంపై దాడి చేసేందుకు అస్త్రంగా ఎంచుకున్నాయి.

# కార్యకర్తకు పెద్ద పదవి.. పవన్ కల్యాణ్ స్ట్రాటజీ అదేనా..?



అమరావతి,ఆయనంటే ఓ ఆశ. సేనాని అంటే భవిష్యత్‌కు భరోసా. కేవలం పవన్ కోసమే పనిచేసే జనసైనికులు కొన్ని లక్షల మంది. అలాంటి అభిమానులు.. జనసేన కార్యకర్తలంటే పవన్‌కు అమితమైన అభిమానం. కార్యకర్తకే పెద్దపీట అని ఆయన అంటున్నా.. కూటమిలో ఉండటంతో కీలక పోస్టులు దక్కకపోవచ్చు. కానీ, కష్టకాలంలో పార్టీకోసం పనిచేసిన కార్యకర్తలందరికీ తన మనసులో చోటు ఉందంటున్నారు జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. మాటల్లో చెప్పడమే కాదు.. కిందిస్థాయి సామాన్య జనసైనికుడిని అందలం ఎక్కించారు.నమ్మిన సిద్ధాంతం కోసం.. అనుకున్న లక్ష్యం కోసం..అతనిది అవిశ్రాంత పోరాటం. ఫస్ట్ టైమ్ ఎన్నికల్లో పోటీ చేసి రెండు చోట్ల ఓడినా కుంగిపోలేదు. పదేళ్ల నిరీక్షణ, నిరంతర శ్రమతో పోరాడి నిలిచి గెలిచారు జనసేన అధినేత పవన్ కల్యాణ్. ఏపీలో పోటీ చేసిన 21 సీట్లలో 21 గెలిచి సరికొత్త రికార్డు క్రియేట్ చేశారు. అయితే ఈ ప్రయాణంలో పవన్ ఎప్పుడూ క్యాడర్ బలోపేతం మీద పెద్దగా కాన్సంట్రేట్ చేయలేదు. కానీ తన ప్రయాణంలో తన వెంట నడుస్తూ.. అప్పటి వైసీపీ ప్రభుత్వ విధానాలపై పోరాడిన ప్రతీ కార్యకర్తను, నేతను గుర్తు పెట్టుకుంటున్నారు. తన దృష్టిలో ఉ న్న ప్రతీ నాయకుడికి పార్టీ పదవో లేకపోతే ఏదైనా నామినేటెడ్ పోస్ట్ కట్టబెట్టి క్యాడర్‌కు ఓ ఇండికేషన్ పంపిస్తున్నారు జనసేనాని.ఏపీలో ప్రధాన ఆలయాల్లో ఒకటి శ్రీకాళహస్తి టెంపుల్. ఆ ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ పోస్ట్‌కు ఉండే డిమాండే వేరు. వాస్తవానికి శ్రీకాళహస్తి ఛైర్మన్ పదవి కోసం టీడీపీతో పాటు జనసేన నుంచి చాలామంది పోటీపడ్డారు. టీడీపీ సీనియర్ లీడర్‌కే శ్రీకాళహస్తి టెంపుల్ ఛైర్మన్ పదవి ఇస్తారని కూడా ప్రచారం జరిగింది. కానీ కూటమిలో భాగంగా ఉన్న పవన్ కల్యాణ్ శ్రీకాళహస్తి ఆలయ కమిటీ ఛైర్మన్ పదవిని జనసేన కోటాలోకి తీసుకున్నారు. అంతేకాదు అత్యంత సాధారణ కార్యకర్తకు శ్రీకాళహస్తి టెంపుల్ ఛైర్మన్ పోస్టును కట్టబెట్టారు. తిరుపతి జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టే సాయిప్రసాద్‌కు ఈ పదవిని కట్టబెట్టడం ద్వారా పనిచేసిన వారికి తగిన గుర్తింపు, గౌరవం దక్కుతుందన్న ఇండికేషన్ పంపినట్లు అయింది.శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన కొట్టే సాయిప్రసాద్ రాజకీయాలపై ఆసక్తి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పై అభిమానంతో జనసేన తరపున చురుకైన కార్యకర్తగా మారారు. ఫ్యాన్సీ షాపు వ్యాపారిగా ఉంటూ రాజకీయంగా చురుగ్గా వ్యవహరించిన సాయిప్రసాద్ గత ప్రభుత్వంలో చేసిన ఓ చిన్న పోరాటం ఆయనకు రాష్ట్రవ్యాప్త గుర్తింపు తెచ్చింది. ఇప్పుడు ఓ పెద్ద ఆలయానికి ఛైర్మన్‌గా చేసిందని అంటున్నారు.వైసీపీ అధికారంలో ఉండగా, శ్రీకాళహస్తిలో ఓ బాలిక మిస్సింగ్ కేసుకు సంబంధించి ఆందోళన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అప్పటి శ్రీకాళహస్తి సీఐ అంజూ యాదవ్ ఆందోళన చేస్తున్న జనసైనికుడు కొట్టే సాయిప్రసాద్‌ను చెంపపై కొట్టారు. అంతేకాకుండా ఆయనపై దురుసుగా వ్యవహరించారు. ఈ సంఘటనపై వీడియో వైరల్ అయింది. అంతేకాకుండా పోలీసు అధికారిగా ప్రజలకు రక్షణ కల్పించాల్సిందిపోయి, తమ పార్టీ కార్యకర్తలపై చేయిచేసుకోడాన్ని సీరియస్‌గా తీసుకున్న జనసేనాని పవన్ కల్యాణ్ శ్రీకాళహస్తికి వెళ్లి సాయిప్రసాద్‌కు సంఘీభావం తెలిపారు. అంతేకాకుండా అతడిని తీసుకుని వెళ్లి తిరుపతి ఎస్పీకి అప్పట్లోనే ఫిర్యాదు చేశారు. బాలిక మిస్సింగ్ కేసుపై జనసేన కార్యకర్తలు ఆందోళన చేయడం, ఈ సందర్భంగా చోటుచేసుకున్న వివాదం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది.ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేనాని పవన్ గతంలో పార్టీ కోసం పనిచేసిన వారిని గుర్తించుకుని పదవుల పందేరంలో ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలో టీటీడీ తర్వాత పెద్దదైన శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ పదవిని ఏరికోరి సాయిప్రసాద్‌కి కట్టబెట్టారు. ఈ పదవి కోసం కూటమిలోని టీడీపీ, బీజేపీ నుంచి కూడా తీవ్ర పోటీ ఎదురైంది. ముఖ్యంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు కూడా ఆలయ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. కానీ, జనసేనాని పవన్ నిర్ణయంతో ముఖ్యమంత్రి చంద్రబాబు జనసేన కార్యకర్త కొట్టే సాయిప్రసాద్‌ను ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేశారు.ఈ నియామకం జనసేన క్యాడర్‌లో ఆశలు రేకెత్తిస్తుంది. పార్టీ కోసం పనిచేస్తే..ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకున్నా.. పదవులు దక్కుతాయని సందేశాన్ని పంపగలిగారు పవన్. కొట్టే సాయికుమార్‌కు పెద్ద పదవి ఇవ్వడంపై జనసైనికులు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పవన్ అంటే ఓ నమ్మకం. ఆయనంటే ఓ ఆశ. అతని వెంటే తమ ప్రయాణం అని పోస్టులతో హోరెత్తిస్తున్నారు. అప్పుడు సీఐ కొట్టే సాయికుమార్‌పై చేయి చేసుకోవడం ఎంత హైలెట్ అయిందో.. ఇప్పుడు ఆయనకు దక్కిన పదవితో అంతకు మించిన హైప్ క్రియేట్ అవుతుంది. ఏదైనా పవన్ తీసుకున్న నిర్ణయం జనసేన క్యాడర్‌నే కాదు సాధారణ పబ్లిక్‌ను కూడా అట్రాక్ట్ చేస్తోంది.

## పేదలంటే జగన్‌కు ఎందుకో కక్ష

అమరావతి,ప్రజావేదికను కూల్చిన వ్యక్తి ఇళ్లను కూడా కూల్చేస్తారని ఎవరూ ఊహించలేదని భాజపా శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు అన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. అందరికీ ఇళ్లు వంటి మంచి కార్యక్రమాన్ని వైకాపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని విమర్శించారు. బలహీన వర్గాలంటే జగన్‌కు ఎందుకంత కక్షనో అర్థం కావట్లేదని పేర్కొన్నారు. ఇసుక పాలసీని తీసుకొచ్చి నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. భవన నిర్మాణ కార్మికులు రోడ్డున పడే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. కాంట్రాక్టర్లను కూడా వేధించి ఇబ్బందికి గురి చేసిన ఘనుడు జగన్ అని ఎద్దేవా చేశారు. విధ్వంసానికి మరోపేరు ఆయనే అని మండిపడ్డారు.మరోవైపు భాజపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు 'థాంక్యూ మోదీ' నినాదంతో అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు.

# ట్రంప్ నిర్ణయంతో టెక్ కంపెనీలకు భారం

న్యూఢిల్లీ, అమెరికా టెక్ కంపెనీల యాజమాన్యాలు ఇకనుంచి హెచ్1బీ వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి రావొచ్చుని అంచా వేస్తున్నారు. వీటి ఫీజు ను భారీగా పెంచి లక్ష డాలర్లు చేయడం సంస్థలకు మోయలేని భారంగా మారే ప్రమాదం ఉంది. ఈమేరకు ఫైనాన్షియల్-టైమ్స్ ఓ కథనం వెలువరించింది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖాస్తులకు మాత్రమే ఇది వర్తించనుంది. అమెరికన్లను నియమించుకొనేలా కంపెనీలపై ఒత్తిడి చేయడమే లక్ష్యంగా ట్రంప్ ఈ నిర్ణయం తీసుకొన్నారు. గతేడాది అన్నీకలిపి 1,41,000 హెచ్1బీ వీసాలు జారీ చేసినట్లు- అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ లెక్కలు చెబుతున్నాయి. అదేస్థాయిలో వీసాలు జారీ చేస్తే.. వాటి కోసం చెల్లించాల్సిన ఫీజు మొత్తం 14 బిలియన్ డాలర్లుగా అంచనాలు ఉన్నాయి. ఈ నిర్ణయం స్టార్టప్ సంస్థలకు శరాఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబినేటర్ సీఈవో గారీటాన్ వెల్లడించారు. విదేశాల్లోని టెక్ హబ్‌లకు ఇది ఓ బహుమతిగా మారిందని ఆందోళన వ్యక్తంచేశారు. ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాలు చేసే అవకాశం ఉందని ఓ న్యాయవాది వెల్లడించారు. ఈ వీసాలపై అధికారాల పరిధిని దాటి నిర్ణయం తీసుకొన్నారని చెబుతున్నారు. ట్రంప్ ప్రకటనను న్యాయస్థానాలు అడ్డుకొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. వీసాకు అవసరమైన కనీస వేతనం పెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి ఈ ప్రకటన చేసిందన్నారు. ఇప్పటికే కొందరు రిపబ్లికన్ చట్టసభ సభ్యులు లాటరీ విధానంలో కాకుండా.. జీతాల ఆధారంగా ఈ వీసాలు మంజూరుచేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు: ఇద్దరు మృతి

జడ్చర్ల, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44వ జాతీయ రహదారిపై రాజాపూర్ వద్ద రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. డ్రైవర్ నిద్రమత్తులో జారుకోవడంతో కారు డివైడర్ ను ఢీకొని అనంతరం మరో కారుపై ఎగిరిపడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు దుర్మరణం చెందారు. మృతులు వనపర్తి ప్రాంతానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వాహనదారుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు.

# సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఛత్తీస్‌ఘడ్ సుముఖత

రాయ్‌పూర్,తెలంగాణ రాష్ట్రంలోని సమ్మక్కసాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్ఓసీ ఇచ్చేందుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ముందుకు వచ్చింది. రాయ్‌పూర్‌లో సీఎం విష్ణు దేవ్ సాయిని తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ కలిశారు. నీట మునిగే భూభాగం పరిహారం భరించేందుకు తెలంగాణ అంగీకారం తెలిపింది. ములుగు జిల్లాలో 6.7 టీఎంసీ సామర్థ్యంతో ఈ సమ్మక్క సాగర్ డ్యామ్ నిర్మాణం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టు వల్ల నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు పరిష్కారం లభించనుంది. రామప్ప-పాఖాల లింక్ కెనాల్ కింద కొత్తగా 12,146 ఎకరాలకు నీరు అందుతుంది. వరంగల్, సూర్యాపేట, మహబూబాబాద్, జనగాం, ఖమ్మం జిల్లాలకు లబ్ధి చేకూరుతుంది. నల్గొండ, వరంగల్‌లో తాగునీటి సమస్యలకు సమ్మక్కసాగర్ పరిష్కారం దక్కుతుంది. 90 కిలోమీటర్ల టన్నెల్ నెట్‌వర్క్‌తో భారీ ఇంజనీరింగ్ డిజైన్ కింద మూడు పంప్‌హౌసులు, క్రాస్ డ్రెయినేజ్ వర్క్స్ ప్రాజెక్ట్‌లో భాగంగా నిర్మించ నున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో 73 హెక్టార్ల భూభాగం నీట మునిగే అవకాశం ఉంది. పరిహారం, పునరావాసం భరించేందుకు తెలంగాణ సిద్ధం అని ఛత్తీస్‌ఘడ్ సిఎంకు మంత్రి ఉత్తమ్ హామీ ఇచ్చారు. ఐఐటీ- ఖరగ్‌పూర్ సబ్‌మెర్జెన్స్ స్టడీ ఫైండింగ్స్ అమలు చేస్తామని ఉత్తమ్ తెలిపారు. ఎన్ఓసీ జారీకి ముందే అడ్వాన్స్ చెల్లింపులు ఇవ్వడానికి తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

# కెటిఆర్ పరువు నష్టంపై బండి కౌంటర్ దాఖలు

హైదరాబాద్,కేటీఆర్ వేసిన పరువు నష్టం దావా పై కేంద్రమంత్రి బండి సంజయ్ కౌంటర్ దాఖలు చేశారు. బండి సంజయ్ కుమార్ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్న ప్రధాన అంశాలు.. తాను చేసిన వ్యాఖ్యలు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టయిన నిందితులు ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఉన్నాయని బండి సంజయ్ పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటు-ంబ సభ్యుల కోసం ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయని నిందితులు ఒప్పుకున్నారని అఫిడవిట్‌లో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో కేటీ-ఆర్ పాత్ర గురించి తనకు తెలియదని బండి సంజయ్ పేర్కొన్నారు. కేటీఆర్ తెలంగాణను అత్యంత సంపన్న రాష్ట్రంగా మార్చారన్న పిటిషనర్ వాదనను ఆయన తోసిపుచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో అవకతవకలు జరిగాయని బండి సంజయ్ ఆరోపించారు. 2014 నుండి 2023 నవంబర్ వరకు రాష్ట్ర అప్పులు భారీగా పెరిగాయని, అలాగే పెండింగ్ బిల్లులు కూడా పెరిగాయని ఆయన తెలిపారు. ఈ కేసులో కోర్టు ఇంజంక్షన్ మంజూరు చేస్తే, అది వాక్ స్వాతంత్యానికి భంగం కలిగిస్తుందని బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడినందుకు తన భావ ప్రకటన స్వేచ్ఛను అడ్డుకోవడం సరికాదని ఆయన వాదించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుమారుడు కేటీ-ఆర్ ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసి ప్రతిపక్ష నాయకులు, న్యాయమూర్తులు, వ్యాపారవేత్తల ఫోన్‌లను ట్యాప్ చేయడానికి ఆదేశించారని బండి సంజయ్ ఆరోపించారు. కేటీ-ఆర్ కోరిన రూ. 10 కోట్లు- చెల్లించాల్సిన అవసరం లేదని బండి సంజయ్ అన్నారు. తాను చేసిన వ్యాఖ్యలు నిందితుల వాంగ్మూలం, ప్రభుత్వ పబ్లిక్ డాక్యుమెంట్ల ఆధారంగా ఉన్నందున క్షమాపణలు చెప్పడానికి కూడా నిరాకరించారు.

## పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

హైదరాబాద్,తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు- సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు- ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

# కిర్రాకు పుట్టించేస్తున్న దళపతి విజయ్



చెన్నై:దళపతి తమిళగ వెట్రి కజగం పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రత్యర్థుల గుండెల్లో రైళ్ళు పరిగెట్టిస్తున్నారు. ఆయన కొత్తగా రాజకీయాల్లోకి వచ్చారు. సుమారు మూడు దశాబ్దాల పాటు తమిళ తెర మీద సూపర్ స్టార్ గా ఏలారు. యాభై ఏళ్ళ పడిలో ఉన్న విజయ్ ప్రజా సేవ చేయాలని రాజకీయాలను ఎంచుకున్నారు. ఆయన తాజాగా జిల్లాల పర్యటనలు చేస్తున్నారు. ఈ సభలకు వస్తున్న జనాలు లక్షల్లో ఉంటున్నారు. జన సునామీ అంటే ఇదే అన్నట్లుగా విజయ్ మీటింగ్స్ హోరెత్తిస్తున్నారు. విజయ్ ఏమి చెప్పినా జనాలు మెస్మరైజ్ అయిపోతున్నారు. తండోపతండాలుగా కదిలి వస్తున్నారు. నేల ఈనిందా ఆకాశం చిల్లు పడిందా అన్నట్లుగా విజయ్ సభలు హౌస్ ఫుల్ గా సాగుతూ ప్రత్యర్థులకు యమ టెన్షన్ పెట్టేస్తున్నాయి.

ఒకే ఒక్కడుగా :

విజయ్ సభలకు వస్తున్న జనాలను చూసిన ప్రత్యర్థి పార్టీలకు ఏమీ పాలు పోవడం లేదు. ఏమిటి ఇంత జనం వస్తున్నారు. నిజంగా విజయ్ అంటే జనాలకు ఇంతలా పిచ్చి ఉందా అని చర్చించుకుంటున్నారు. ఏమిటి విజయ్ జనంలో కిర్రాకు పుట్టించేస్తున్నారే అని కూడా అంటున్నారు. వచ్చిన జనాలు అలా ఆయన స్పీచ్ వింటూ తమను తాము మరచిపోతున్నారు. దీనిని చూసిన రాజకీయ విశ్లేషకులు సైతం ఇది సినిమా గ్లామర్ మాత్రమే కాదు అంతకు మించి ఏదో ఉంది అని అంటున్నారు. విజయ్ క్రౌడ్ పుల్లర్ గా మారారు. ఒకే ఒక్కడిగా బరిలోకి దిగి ప్రత్యర్థులను అల్లల్లాడిస్తున్నరు

మార్పు కోసమా :

తమిళనాడులో అయిదేళ్ళు మాత్రమే ఒక పార్టీకి అధికారం ఇస్తారు. ఆ తరువాత రెండవ పార్టీని తెచ్చి పెడతారు. దశాబ్దాలుగా అక్కడ సాగుతున్న రాజకీయమే అలా ఉంటుంది. ఈసారి చూస్తే డీఎంకే అధికారంలో ఉంది. అయిదేళ్ళు పూర్తి చేసుకున్న స్టాలిన్ ప్రభుత్వానికి సహజంగానే యాంటీ ఇంకెంబెన్సీ ఉందని అంటున్నారు. అయితే దానిని సొమ్ము చేసుకోవడానికి అన్నా డీఎంకేకు అంత సత్తా లేదని అంటున్నారు. ఆ పార్టీకి ప్రజాకర్షణ కలిగిన నాయకత్వం లేమి పీడిస్తోంది. బీజేపీతో పొత్తు ప్లస్ నా లేక మైనస్ నా అన్నది తరువాత తేలే విషయమని అంటున్నారు. దాంతో ఇపుడు మార్పు కోరుతున్న జనాలు విజయ్ పార్టీ వైపు చూస్తున్నారా అన్న చర్చ సాగుతోంది.

కన్ను గీటుతున్న పార్టీలు :

విజయ్ కి వస్తున్న ఆదరణను చూసిన రాజకీయ పార్టీలు కన్ను గీటుతున్నాయి. విజయ్ పార్టీతో పొత్తుకు అన్నా డీఎంకే పూర్తిగా ఆసక్తిని ప్రదర్శిస్తోంది. అన్నా డీఎంకే ప్రధాన కార్యదర్శి మాజీ సీఎం పళని స్వామి అయితే విజయ్ పార్టీతో పొత్తు ఉండాల్సిందే అంటున్నారు. అయితే బీజేపీని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న విజయ్ అన్నా డీఎంకేతో కలవడం కష్టమే అంటున్నారు. ఇంకో వైపు కాంగ్రెస్ తమిళనాడు శాఖ కూడా తమకు ఈసారి డీఎంకే ఎక్కువ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తోంది. అలా కనుక కుదరకపోతే తాము వేరే మార్గాలు చూసుకుంటామని అంటున్నట్లుగా చెబుతున్నారు. అంటే విజయ్ పార్టీతో పొత్తుకు కాంగ్రెస్ కూడా ఆలోచిస్తుంది అన్న చర్చ సాగుతోంది. మొత్తం మీద చూస్తే విజయ్ పొలిటికల్ అట్రాక్షన్ గా మారిపోయారు. అయితే తనకు వస్తున్న జనాలను చూసి విజయ్ ఒంటరి పోరుకే సిద్ధపడతారు అని అంటున్నారు.

# మోదీ భజనలో తగ్గేదేలేదు.. కారణం అదేనా?



అమరావతి,ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ కూటమిలో బీజేపీ కూడా ఉంది. అదే బీజేపీ కేంద్రంలోని ఎన్డీఏ కూటమిలో ప్రధాన పార్టీ. రాష్ట్రంలోని కూటమిని వ్యతిరేకించే ఏ పార్టీ అయినా కేంద్రంలోని కూటమిని వ్యతిరేకించినట్టే లెక్క. కానీ ఏపీలో అలా కాదు, ఆ మాటకొస్తే అసలు జగన్ తీరే వేరు. జగన్ ఎన్డీఏ కూటమిలో చేరరు, అలాగని బయట సైలెంట్ గా ఉండరు. ఎన్డీఏ తీసుకునే ఏ నిర్ణయానికైనా ఆయన సై అంటారు, ఒకవేళ అనలేదా? ఏం జరుగుతుందో జగన్ కే బాగా తెలుసు. ఇటీవల ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో జైలునుంచి ప్రత్యేక అనుమతి తీసుకుని వచ్చి మరీ వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఓటు వేశారు. ఆయన ఎవరికి ఓటు వేశారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తాజాగా జగన్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలను ఓ రేంజ్ లో మోసేశారు. జీఎస్టీకి సంస్కరణలకు ఆయన జీ హుజూర్ అన్నారు. జీఎస్టీ సవరణను విప్లవాత్మక చర్యగా అభివర్ణించారు జగన్. పన్నుల విధానాన్ని మరింత సరళతరం చేస్తూ, సామాన్యులు కూడా భరించేలా జీఎస్టీలో మార్పులు చేయడం అభినందనీయం అని కొనియాడారు. అక్కడక్కడ కొన్ని లోటుపాట్లు ఉన్నా, అభ్యంతరాలు ఎదురైనా, జీఎస్టీలో సవరణ ఫలాలు ప్రతి వినియోగదారుడికి చేరుతాయని తాను నమ్ముతున్నట్టు చెప్పారు. దేశంలో వస్తువుల వినియోగంతో పాటు, పెట్టుబడుల రంగానికి ఈ సంస్కరణలు మరింత ప్రోత్సాహకంగా ఉంటాయన్నారు జగన్.

జగన్ కాదు భజన్

ఈ మాట స్వయానా జగన్ చెల్లెలు షర్మిలే అంటున్నారు. మోదీ భజనలో జగన్ ఆరితేరిపోయారంటున్నారు. కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన.. మోదీని పొగిడినా, మోదీ నిర్ణయాల్ని స్వాగతించినా పెద్ద పట్టింపు లేదని, కానీ జగన్ ఇలా తయ్యారేంటని ఆమె పలుమార్లు నిలదీశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా ఆయన వ్యతిరేకించిన బీజేపీతో జగన్ మిలాఖత్ కావడాన్ని షర్మిల తీవ్రంగా తప్పుబట్టారు. కానీ జగన్ అవేవీ పట్టించుకోరు. మోదీని ప్రసన్నం చేసుకోవడమే ఆయన ప్రధాన కర్తవ్యం.

మండలిలో బుక్కైన వైసీపీ..

శాసన సభకు వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు, శాసన మండలికి మాత్రం వారు కచ్చితంగా హాజరవుతున్నారు. ఈ క్రమంలో జీఎస్టీ సంస్కరణలకు మద్దతుగా మండలిలో ఓ తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానానికి వైసీపీ ఓటు వేయలేదు. అలాగని తీర్మానాన్ని తిరస్కరించనూ లేదు. కేవలం బీఏసీ సమావేశంలో ఆ తీర్మానాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. కానీ సభలో మాత్రం వ్యతిరేకించలేదు. అంటే ఇక్కడ వైసీపీ డబుల్ గేమ్ క్లియర్ గా తెలుస్తోంది. పార్టీ అధినేత జీఎస్టీని పొగుడుతారు, మండలిలో ఆ పార్టీ సభ్యులు మాత్రం జీఎస్టీ సంస్కరణలకు మద్దతుగా తెచ్చిన తీర్మానానికి అనుకూలంగా ఓటు వేయరు. పోనీ వ్యతిరేకంగా వేస్తే ఎక్కడ బీజేపీ ఆగ్రహానికి గురి కావలసి వస్తుందోనన్న భయం కూడా వారికి ఉంది. అందుకే ఓటింగ్ లో పాల్గొనకుండా బయటకు వెళ్లిపోయారు వైసీపీ సభ్యులు.

కేసుల భయమేనా?

జగన్ చుట్టూ ఉన్న పాత కేసులతోపాటు, వైఎస్ వివేకా హత్య కేసు కూడా ఆయనకు ఇబ్బందికరంగా మారింది. అధికారంలో లేడు కాబట్టి.. కేంద్రం కనుసైగ చేస్తే ఏదో ఒక కేసులో జగన్ అరెస్ట్ అయ్యే అవకాశముందని అంటున్నారు. ఆ కేసులబారినుంచి తప్పించుకోడానికే ఆయన మోదీని ప్రసన్నం చేసుకునే పనుల్లో బిజీగా ఉంటారనేది వైరి వర్గాల వాదన. ఎవరి వాదన ఎలా ఉన్నా.. జగన్ మాత్రం అవకాశం దొరికినప్పుడల్లా కేంద్రంలోని ఎన్డీఏకి జై కొడతారనడంలో ఎలాంటి సందేహం లేదు.

# శాసనమండలిపై టిడిపి కూటమి ప్లాన్ అదే!

అమరావతి, ఏపీలో విచిత్ర రాజకీయ పరిస్థితుల కొనసాగుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కూటమి టార్గెట్ చేస్తోంది. కూటమిని తట్టుకొని నిలబడాలని చూస్తోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. ఈ క్రమంలో శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే పోరాడుతోంది. ప్రభుత్వ వైఫల్యాలను వైసీపీ ఎమ్మెల్సీలు ఎండగడుతున్నారు. మండలి చైర్మన్గా వైసీపీ నేత ఉండడంతో గట్టిగానే ప్రశ్నిస్తున్నారు. మంత్రులు ధీటుగా బదిలిస్తున్నారు కానీ.. కూటమి ఎమ్మెల్సీ ల నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడం లేదు. అందుకే ఇప్పుడు టిడిపి కూటమి శాసనమండలిపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. పెద్ద ఎత్తున వైసీపీ ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకోవాలని భావిస్తున్నట్లు సమాచారం. అందుకే ఏడాది కిందట వైసీపీకి రాజీనామా చేసిన ఎమ్మెల్సీలు ఇప్పుడు కూటమి బాటపడుతున్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత దాదాపు ఆరుగురు వరకు ఎమ్మెల్సీలు రాజీనామా చేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి. వారి రాజీనామాకు చైర్మన్ తెలపకపోవడంతో పొలిటికల్ జంక్షన్ లో నిలబడి పోయారు. అయితే ఇప్పుడు ప్రత్యేక వ్యూహంతో కూటమి ఆహ్వానించడంతో ఆ పార్టీలో చేరిపోయారు. అయితే మండలి పై పూర్తి పట్టు సాధించేందుకు చంద్రబాబు గట్టి ప్లాన్ వేసినట్లు సమాచారం.

మరో రెండేళ్లు ఆగితేనే..

శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత ఉంది. 2027 నాటికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గి కూటమి బలం పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం మండలిలో 58 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం అధికారికంగా తెలుగుదేశం పార్టీకి 10, జనసేనకు ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. అయితే మార్చిలో జరిగిన ఎన్నికల్లో ఐదుగురు ఎమ్మెల్సీలు కూటమికి సొంతమయ్యారు. ప్రస్తుతం శాసనమండలిలో టిడిపి కూటమి బలం 16 మంది ఎమ్మెల్సీలు. మరో ఏడుగురు ఎమ్మెల్సీలు కూటమి పార్టీల్లో చేరారు. ఈ లెక్కన కూటమి బలం 23 కు చేరింది. ఇంకా చాలామంది ఎమ్మెల్సీలు టిడిపి కూటమి టచ్ లోనే ఉన్నారు. ఈ లెక్కన మరో ఏడుగురు ఎమ్మెల్సీలను తమ వైపు తిప్పుకుంటే.. మండలిలో కూటమికి చేజిక్కినట్టే. మొన్న ఆ మధ్యన విజయనగరం జిల్లాకు



చెందిన ఓ ఎమ్మెల్సీ టిడిపికి సహకరించారని అనర్హత వేటు వేసిన సంగతి తెలిసిందే. అయితే ఆయన కోర్టుకు వెళ్లి ఎమ్మెల్సీ పదవిని తిరిగి పొందా రు. టిడిపికి మద్దతు గానే ఉన్నారు. అలాంటి చాలామంది ఎమ్మెల్సీలు ఉన్నారు.

కోర్టు అనుకూలంగా తీర్పు ఇస్తే..

ప్రస్తుతం మండలి చైర్మన్ వద్ద ఏడుగురు వైసీపీ ఎమ్మెల్సీల రాజీనామా లేఖలు ఉన్నాయి. అవి ఆమోదానికి నోచుకోవడం లేదు. దీంతో ఎమ్మెల్సీలు కోర్టుకు వెళ్లారు. వారి రాజీనామాల విషయంలో కోర్టు అనుకూల తీర్పు ఇస్తే.. మరో ఏడుగురితో సైతం రాజీనామా చేయించేందుకు కూటమి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. తద్వారా సభలో 30 మంది ఎమ్మెల్సీలతో చైర్మన్ మోసేన్ రాజు పై అవిశ్వాసానికి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. అయితే ఇటీవల జనసేనలో చేరిన ఎమ్మెల్సీ జయ మంగళం వెంకటరమణ కోర్టుకు ఆశ్రయించారు. దీంతో ఓ పదివేల రూపాయలు జరిమానా కట్టాలని శాసనమండలి కార్యాలయానికి ఆదేశించింది కోర్టు. ఈ కేసు విచారణకు గాను ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నారని కోర్టు ఆ నిర్ణయానికి వచ్చింది. దీంతో రాజీనామాలు చేసిన ఎమ్మెల్సీల విషయంలో కోర్టు సానుకూల తీర్పు వస్తుందని భావిస్తున్నారు. కోర్టు తీర్పు ఆధారంగా శాసనమండలిలో వైసిపి భవితవ్యం ఆధారపడి ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# స్వదేశీ ఉత్పత్తులను వాడండి..దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహిద్దాం



న్యూఢిల్లీ,నవరాత్రి మొదటి రోజైన సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ ప్రజలకు బహిరంగ లేఖను రాశారు. ఈ లేఖలో ఆయన దేశ ప్రజలందరికీ స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని సూచించారు. దుకాణదారులు అందరూ 'భారతదేశంలో తయారు చేసిన' ఉత్పత్తులను విక్రయించాలని విజ్ఞప్తి చేశారు. 'మనం గర్వంగా చెప్పుకుందాం - మనం కొనేది స్వదేశీ, మనం అమ్మేది స్వదేశీ' అని ప్రధాని బహిరంగ లేఖలో పేర్కొన్నారు. దేశంలో నూతన ఏ÷ు సంస్కరణలు అమలులోకి రావడంతో తగ్గిన ఏ÷ు రేట్లు- 375 వస్తువులపై వర్తిస్తాయని పేర్కొన్నారు. ఆటోమొబైల్స్ నుంచి రోజువారీ వినియోగ వస్తువుల వరకు ఈ జీఎస్టీ తగ్గింపు జరిగిందని తెలిపారు. జాతినుద్దేశించి ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. ఆదాయపు పన్ను సంస్కరణలతో పాటు-, నేటి నుంచి అమల్లోకి వచ్చే జీఎస్టీ రేటు- సవరణలతో భారతీయులు ... 2.5 లక్షల కోట్లు- ఆదా అవుతుందన్నారు. ప్రధాని దీనిని 'బచత్ ఉత్సవ్' గా అభివర్ణించారు. తగ్గిన జీఎస్టీ రేట్లు- పేదలకు, మధ్యతరగతికి గొప్ప ఉపశమనం కలిగిస్తాయని చెప్పారు. ఈ సంస్కరణలతో యువత, రైతులు, మహిళలు, దుకాణదారులు, వ్యాపారులు, వ్యవస్థాపకులు అందరూ గొప్ప ప్రయోజనం పొందుతారని అన్నారు. పండుగ సీజన్లో జీఎస్టీ తగ్గింపు అనేది ప్రజలకు మరింత ఆదా అవుతుందన్నారు. కొత్త జీఎస్టీ విధానం మధ్యతరహా, చిన్న వ్యాపారాలపై చూపే సానుకూల ప్రభావాన్ని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఇది పోటీ-తత్వాన్ని, ఆర్థిక వ్యవస్థను పెంచుతుందని అన్నారు.జీఎస్టీ తగ్గింపుతో స్నాక్స్, కాఫీ, నెయ్యి, పనీర్, వెన్న, కెచప్, జామ్, డ్రై ఫ్రూట్స్, ఐస్ క్రీం వంటి రోజువారీ వినియోగ వస్తువులపై రేట్లు- తగ్గుతాయి. టీ-వీలు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు వంటి వస్తువులపై కూడా ఏ÷ు తగ్గించారు. ఔషధాలపై 12శాతంనుంచి 5శాతానికి జీఎస్టీ తగ్గించారు. క్యాన్సర్, జన్యుపరమైన, అరుదైన వ్యాధులకు కీలకమైన ప్రాణాలను రక్షించే మందులను పూర్తిగా పన్ను నుంచి మినహాయించారు.

# నలుగురిలో నలిగిపోతున్న ఆ ఇద్దరూ మంత్రులు!

విజయవాడ:ఉత్తరాంధ్రాలో కూటమికి నలుగురు మంత్రులు ఉన్నారు. ఈ నలుగురూ తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. వీరి పనితీరుని ఎప్పటికపుడు టీడీపీ మధింపు చేస్తోంది. ఇప్పటికి పదిహేను నెలలు పాలన సాగింది. దాంతో మంత్రులు ప్రభుత్వపరంగా చేయాల్సిన కార్యక్రమాలు కానీ చూపించాల్సిన జోరు కానీ చాలానే ఉంటుంది. ఒక విధంగా హానీమూన్ సమయం పూర్తి అయింది. దాంతో మంత్రులకు అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా దిశానిర్దేశం చేస్తూ వస్తున్నారు. ఆ మధ్యన మంత్రుల పనితీరు మీద ముఖ్యమంత్రి ఒకసారి హెచ్చరించినట్లుగా వార్తలు వచ్చాయి. అందులో కొందరిని పక్కకు పెట్టవచ్చు అని కూడా ప్రచారం సాగింది.అయితే ప్రభుత్వానికి బొత్తిగా ఏడాది కూడా కాలేదని ఆగారని కూడా చెప్పుకున్నారు. మరో మూడు నెలలు ఆగితే ఏణ్ణర్థం అవుతుంది. అయినా మంత్రులు జోరు చేయకపోతే ప్రభుత్వానికే ఇబ్బంది అని కూటమి పెద్దలు భావిస్తున్న నేపథ్యం ఉంది. కొద్ది నెలల క్రితం పనితీరు బాగా లేదని ప్రచారం సాగిన మంత్రులలో ఉత్తరాంధ్రా నుంచి ఒకరిద్దరు ఉన్నారు అని చర్చ జరిగింది. అప్పట్లో జూనియర్ మంత్రుల పేరులు ఎక్కువగా అంతా ఆలోచించారు. అయితే ఇపుడు మాత్రం సీనియర్ మంత్రి విషయంలోనే ప్రభుత్వం అసంతృప్తిగా ఉందని ప్రచారం సాగడం విశేషం. అలాగే ఒక మహిళా మంత్రి విషయంలోనూ అదే విధంగా కూటమి పెద్దలు భావిస్తున్నారు అని అంటున్నారు.ఆ మధ్య దాకా విజయనగరం జిల్లాకు చెందిన మంత్రి తొలిసారి ఎమ్మెల్యే అయిన కొండపల్లి శ్రీనివాస్ విషయంలోనే అంతా చర్చించేవారు ఒకేసారి ఎమ్మెల్యే మంత్రి వచ్చేసరికి ఆయన తడబడుతున్నారు అని కూడా అనుకున్నారు. అయితే నెమ్మదిగా ఆయన పట్టు సాధిస్తున్నారు. జిల్లాలో తన మాట చెల్లేలా చేసుకుంటున్నారు. అటు పార్టీని ప్రభుత్వాన్ని కూడా సమన్వయంతో నడిపిస్తున్నారు అని అంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను కూడా ప్రజలకు మీడియాకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు.అయితే ఉమ్మడి విజయనగరం జిల్లాకు చెందిన గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విషయంలోనే కొంత అసంతృప్తి కనిపిస్తోంది అని అంటున్నారు. ఆమె పనితీరులో వేగం లేకపోవడంతో గిరిజన శాఖలో అవినీతి వెల్లువెత్తుతోందన్న ఆరోపణలు ఆమెను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని అంటున్నారు. ఇదే శాఖలో ఒక చీఫ్ ఇంజనీర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి దొరికిపోవడం పెను సంచలనం రేపింది. దీంతోనే ఇపుడు ఆ శాఖ మంత్రిగా ఆమె ఇబ్బంది పడుతున్నారని అంటున్నారు. శ్రీకాకుళం జిల్లాలో చూస్తే సీనియర్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కీలకమైన వ్యవసాయ శాఖ మంత్రిగా తన పనితీరుని సరిగ్గా కనబరచడం లేదని విమర్శలు ఉన్నాయి. ముఖ్యంగా యూరియా కొరత విషయంతో ఆయన సమర్థత మీద విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తూంటే అధికార కూటమి వెనకేసుకుని రాలేని పరిస్థితి ఉంది అని అంటున్నారు. దాంతో పాటుగా ఏడాదిన్నర మంత్రిత్వంలో ఆయన శాఖ విషయంలో ఎన్నో విమర్శలు విపక్షాలు చేస్తూనే ఉన్నాయి.ఎంతో ముఖ్యమైన



శాఖను ఆరు సార్లు ఎమ్మెల్యేగా చేసిన సీనియర్ నేతకు అప్పగిస్తే ప్రభుత్వం ఇబ్బంది పడుతోందని కూటమి పెద్దలు భావిస్తున్నారని టాక్. ఇక తన పదవిని కాపాడుకోవడం కోసం అచ్చెన్నాయుడు వైసీపీ మీద విమర్శలు చేస్తున్నారు మంత్రి సొంత నియోజకవర్గం టెక్కలి వైసీపీ ఇంచార్జి పేడాడ తిలక్ మండిపడుతున్నారు. మంత్రి అసమర్థుడని కూడా నిందించారు. ఇవన్నీ పక్కన పెడితే యూరియా బస్తాలు బ్లాక్ మార్కెట్ కి తరలివెళ్ళాయన్న ఆరోపణలు కూడా మంత్రిని ఇబ్బంది పెడుతున్నాయని అంటున్నారు. దీని మీద బహిరంగ చర్చకు తాము సిద్ధమని మంత్రి అనుచరులే బ్లాక్ చేస్తున్నారు అని పేడాడ తిలక్ సవాల్ చేశారు.రాష్ట్రంలో రైతులు అంతా ఎరువులు విత్తనాలు లేక గిట్టుబాటు ధరలు లేక నానా అగచాట్లు పడుతున్నారని వ్యవసాయ మంత్రికి కనీస అవగాహన లేకపోవడం వల్లనే ఈ దుస్థితి అని వైసీపీ దుయ్యబెడుతోంది. మరో వైపు జిల్లాలో కూడా పార్టీలో వర్గ పోరు రాజుకోవడం మంత్రిగా ఉంటూ అచ్చెన్నాయుడు ఈ విషయంలో చక్కబెట్టాల్సిన తీరులో వ్యవహరించకపోవడం కూడా పార్టీ పెద్దల దృష్టిలో ఉంది అని అంటున్నారు. ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ సైతం తనను అణగదొక్కేందుకు సొంత పార్టీలోని వారే చూస్తున్నారు అని పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేసినట్లుగా చెప్పుకుంటున్నారు. మొత్తం మీద చూస్తే సీనియర్ మంత్రికిగా అచ్చెన్నాయుడు పనితీరు అయితే పెద్దలకు అంతగా నచ్చడం లేదు అనే అంటున్నారు.ఉమ్మడి విశాఖ జిల్లాలో చూస్తే హోం మంత్రిగా కీలక శాఖను చూస్తున్న వంగలపూడి అనిత మీడియా ముందు గట్టిగానే మాట్లాడుతూ ప్రభుత్వాన్ని సమర్థిస్తూ వస్తున్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో కొంత ఇబ్బంది ఉన్నా అనిత మాత్రం కూటమి ప్రభుత్వాన్ని ఎప్పటికపుడు కాసుకొస్తూండడం ఆమెకు ప్లస్ పాయింట్గా ఉందని అంటున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ అంటూ ఉంటే కనుక ఉత్తరాంధ్రా నుంచి భారీ మార్పులే ఉంటాయని అంటున్నారు. శ్రీకాకుళం నుంచి మార్పు మొదలవుతుందని విపక్షాలు అంటున్నా కూటమి పెద్దలు కూడా చాలా సమీకరణలు బేరీజు వేసుకుంటున్నారు అని అంటున్నారు.

# కడప రెడ్డెమ్మపై టీడీపీ అధిష్టానం వివక్ష!



కడప : కడప రెడ్డెమ్మ, ఎమ్మెల్యే ఆర్.మాధవీరెడ్డిపై టీడీపీ అధిష్టానం వివక్ష చూపుతోందా? అంటే%ా% ఔననే సమాధానం వస్తోంది. ఎవరైతే బల ప్రయోగం చేయగలిగే సత్తా వుంటుందో, వాళ్లదే రాజ్యం అన్నట్టుగా కడప టీడీపీలో వ్యవహారం తయారైంది. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డికి కాస్త ఎమోషన్, దుందుడుకుతనం ఉన్నాయి. ఇవే ఆమెకు శత్రువులయ్యాయి.అలాగని కడప ఎమ్మెల్యేగా ఆమె ఉండగా, ఇతర నియోజకవర్గాలకు చెందిన సొంత పార్టీ నాయకులు పెత్తనం చేయడానికి ప్రయత్నించడాన్ని అధిష్టానం ప్రోత్సహించడం విమర్శలకు దారి తీస్తోంది. కడపలో మాధవీరెడ్డికి వ్యతిరేకంగా టీడీపీలో గ్రూపులను ప్రోత్సహిస్తున్నదెవరో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్కు బాగా తెలుసు. అయితే సంబంధం లేని నియోజకవర్గాల్లో ఇతరులు కాళ్లు, వేళ్లు పెడుతూ, రాజకీయంగా సొంత పార్టీకి నష్టం కలిగించే చర్యలపై టీడీపీ అధిష్టానం మౌనం మాధవీరెడ్డిపై మరింత వ్యతిరేకతకు దారి తీస్తోంది.ఇవాళ దేవుని కడపలో మాధవీరెడ్డికి వ్యతిరేకంగా సొంత పార్టీ నాయకులు పూజలు చేయడం చర్చనీయాంశమైంది. దేవుని కడపలో పూజల అనంతరం టీడీపీ నాయకులు మాట్లాడుతూ మాధవీరెడ్డి లాంటి ప్రజా వ్యతిరేక ఎమ్మెల్యేని ఇంత వరకూ చూడలేదన్నారు. వైసీపీ నుంచి వచ్చిన వాళ్ల పనులు చేస్తూ, తమను పక్కన పెట్టారని వాళ్లంతా వాపోయారు. ఇప్పటికైనా మాధవీరెడ్డికి జ్ఞానోదయం కలిగించాలని వాళ్లంతా కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామికి పూజలు చేయడం గమనార్హం.అలాగే ఎమ్మెల్యే దగ్గరికి వెళితే, పుత్తా నరసింహారెడ్డి, ఆలంఖాన్పల్లె లక్ష్మిరెడ్డి వర్గమని ముఖం మీదే చెబుతూ, పనులు చేసే ప్రశ్నే లేదని తెగేసి చెప్పడం అన్యాయమని మండిపడ్డారు.కడప సిటీలో ఎనిమిది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ కండువాలు కప్పుకున్నారు.

వీళ్లలో రెండో డివిజన్కు చెందిన సుబ్బారెడ్డి ఉన్నారు. అయితే సుబ్బారెడ్డి టీడీపీలో చేరిన తర్వాత, తమకు ప్రాధాన్యం తగ్గిందని, పనులు కూడా కావడం లేదని దేవుని కడప మాజీ సర్పంచ్, టీడీపీ నాయకుడు కృష్ణారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అందూరి రాంప్రసాద్రెడ్డి తదితరులు అసంతృప్తిగా ఉన్నారు.సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కడపలో వైసీపీ కార్పొరేటర్లు, ఆ పార్టీ నాయకుల్ని చేర్చుకున్నట్టు ఎమ్మెల్యే మాధవీరెడ్డి చెబుతున్నారు. కడపలో టీడీపీకి ఓట్లు వున్నప్పటికీ నాయకులు లేరని మాధవీరెడ్డి, ఆమె భర్త, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులరెడ్డి భావన. కావున వైసీపీ నుంచి ఎంత మంది వస్తే, అందర్నీ చేర్చుకుని కడపలో టీడీపీని బలోపేతం చేసుకునే ఆలోచనలో మాధవీరెడ్డి దంపతులున్నారు.ఇక్కడే టీడీపీ పాత నాయకులకు కోపం వస్తోంది. వైసీపీ నాయకుల్ని చేర్చుకంటే తమ గతేం కావాలనేది వాళ్ల ఆవేదన. పాత, కొత్త నాయకుల్ని కలుపుకుని వెళ్తామని మాధవీరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి అంటున్నారు. కడపలో మాధవీరెడ్డిపై సొంత పార్టీలోని వ్యతిరేకతను సాకుగా తీసుకుని, పక్క నియోజకవర్గాలకు చెందిన టీడీపీ నాయకులు బహిరంగంగానే ప్రోత్సహిస్తున్నారు. కొన్ని విషయాల్లో వాళ్లను ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు మాధవీరెడ్డి, ఆమె భర్తకు లేవు.దీంతో రోజురోజుకూ మాధవీరెడ్డికి వ్యతిరేకంగా సొంత పార్టీ నాయకులు గళమెత్తుతున్నారు. టీడీపీ అధిష్టానం మాత్రం మౌనంగా వుంటూ, అసమ్మతి వర్గాన్ని ప్రోత్సహించడం మాధవీరెడ్డి వర్గానికి కోపం తెప్పిస్తోంది. రానున్న రోజుల్లో కడప టీడీపీలో విభేదాలు, రచ్చకు దారి తీయొచ్చు. ఆ లోపు అధిష్టానం మేల్కొని చక్కదిద్దుకుంటే సరే, లేకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com